కూష్మాండ అవతారంలో అమ్మవారు

ఆదిలాబాద్ రూరల్, అక్టోబర్ 18 : జిల్లా వ్యాప్తంగా దుర్గాదేవీ నవరాత్రోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మండపాల్లో కొలువు దీరిన అమ్మవారు బుధవారం నాలుగో రోజు కూష్మాండ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. జిల్లా కేంద్రంలోని దుర్గామాత ఆలయానికి వివిధ ప్రాంతాల నుంచి భక్తులు వచ్చి అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు.

ప్రజల చెంతకే వైద్యం

రాజుల్‌గూడలో మందులు అందజేస్తున్న వైద్య సిబ్బంది

నార్నూర్, అక్టోబర్ 18 : ప్రజల చెంతకే వైద్యం అందించేలా వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని ఆరోగ్య పర్యవేక్షకుడు చౌహాన్ చరణ్‌దాస్ అన్నారు. బుధవారం మాన్కాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని రాజుల్‌గూడలో నార్నూర్ వైద్య సిబ్బంది ప్రజలకు వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకురాలు సత్యవ్వ, ఆరోగ్య సహాయకుడు ఈశ్వర్, ఏఎన్ఎంలు, ఆశకార్యకర్త నిర్మలబాయి పాల్గొన్నారు.

మరోసారి గెలిపిస్తే మరింత అభివృద్ధి

- మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, వార్డు ఇన్‌చార్జి మెట్టు ప్రహ్లాద్
- రీక్షా కాలనీలో ప్రచారం

ఎదులాపురం, అక్టోబర్ 18 : బీఆర్ఎస్ పార్టీని మరోసారి గెలిపిస్తే మరింత అభివృద్ధి జరుగుతుందని, ఎమ్మెల్యే జోగు రామన్నతో ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, వార్డు ఇన్‌చార్జి మెట్టు ప్రహ్లాద్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం జిల్లా కేంద్రంలోని 42వ వార్డు రీక్షా కాలనీలో ఇంటింటికీ తిరిగి కౌన్సిలర్ అవుల వెంకన్నతో కలిసి ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటు వేయాలని కరపత్రాలు అందజేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. ఆయన వెంట వార్డు ఇన్‌చార్జిలు సీహెచ్ రాజన్న, స్వామిరెడ్డి, బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు బుట్టి శివకుమార్, తదితరులు ఉన్నారు.

ప్రచారంలో కరపత్రాన్ని అందజేస్తున్న మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, వార్డు ఇన్‌చార్జి మెట్టు ప్రహ్లాద్

కళాశాలల్లో బతుకమ్మ సంబురాలు

ఆదిలాబాద్‌రూరల్ : ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాలలో బతుకమ్మలతో అధ్యాపకులు, విద్యార్థినులు

ఆదిలాబాద్ రూరల్, అక్టోబర్ 18 : ఆదిలాబాద్‌లోని ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాలలో బతుకమ్మ సంబురాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీఐఈవో రవీంద్రకుమార్ హాజరయ్యారు. విద్యార్థినులు రకరకాల పూలతో బతుకమ్మలు పేర్చి కళాశాల ఆవరణలో అధ్యాపకురాళ్లతో కలిసి పాటలు పాడుతూ బతుకమ్మ ఆడారు.

ఆదిలాబాద్ ఐటీఐ కళాశాలలో..

ఆదిలాబాద్ రూరల్, అక్టోబర్ 18: ఆదిలాబాద్‌లోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో విద్యార్థులు, మహిళా అధ్యాపకులు బతుకమ్మ పాటలకు కొలాటాలు, చప్పట్లు కొడుతూ సందడి చేశారు. అనంతరం సమీప వాగులో నిమజ్జనం చేశారు. మహిళలు సంప్రదాయంగా జరుపుకొనే పండుగ బతుకమ్మ అని కళాశాల ప్రిన్సిపాల్ సుజాత అన్నారు.

నార్నూర్, అక్టోబర్ 18 : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధ్యాపకులు, విద్యార్థినులు బతుకమ్మ సంబురాలు ఘనంగా నిర్వహించా రు. అనంతరం సమీపంలోని చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. కార్యక్ర మంలో ప్రిన్సిపాల్ మహేందర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి బాలాజీకాంబ్లే, అధ్యాపకులు సుజాత, ఉదయ్‌కుమార్, నరేశ్, జ్వలేందర్, శివకుమార్, వైష్ణవి, బోధనేతర సిబ్బంది గజానంద్, కృష్ణవేణి పాల్గొన్నారు.

నేరడిగొండలో..

నేరడిగొండ, అక్టోబర్ 18 : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బతుకమ్మ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థినులు రంగు రంగుల పూలతో బతుకమ్మలను పేర్చారు. కళాశాల ఆవరణలో బతుకమ్మలను ఉంచి విద్యార్థినులు, అధ్యాపకురాలు డీజే పాటలతో చుట్టూ నృత్యాలు చేస్తూ హోరెత్తించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శబనా తర్నం, అధ్యాపకుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాదవ్ బలరాం, అధ్యాపకులు పాల్గొన్నారు.

నార్నూర్ : ప్రభుత్వ కళాశాలలో బతుకమ్మ ఆడుతున్న అధ్యాపకుళ్లు, విద్యార్థినులు

నేరడిగొండ: బతుకమ్మ ఆడుతున్న అధ్యాపకుళ్లు, విద్యార్థినులు

ఆదర్శ ఉద్యోగుల అభినందన సభ

ఉద్యోగిని సన్మానిస్తున్న రీజినల్ మేనేజర్ సోలేమాన్

ఆదిలాబాద్ రూరల్, అక్టోబర్ 18 : ఆర్టీసీ సంస్థను అభివృద్ధి పథంలో తీసుకెళ్లడంలో డ్రైవర్లు, కండక్టర్ల పాత్ర ఎంతో కీలకమని రీజినల్ మేనేజర్ సోలేమాన్ పేర్కొన్నారు. బుధవారం ఆదిలాబాద్‌లోని ఆర్టీసీ డిపో కార్యాలయంలో ఆదర్శ ఉద్యోగుల సభను నిర్వహించారు. సెప్టెంబర్ నెలలో డిపోకు అధిక ఆదాయం తీసుకువచ్చిన సిబ్బందికి ప్రశంసాపత్రాలు అందజేసి నగదు పురస్కారం అందజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ రీజినల్ మేనేజర్లు ప్రణీత్, ప్రవీణ్, డిపో మేనేజర్ కల్పన, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

నార్నూర్, అక్టోబర్ 18 : గాదిగూడ మండలం దాబా(బీ) గ్రామంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించా రు. ఈ సందర్భంగా బ్యాంక్ మేనేజర్ మానితరెడ్డి మాట్లాడుతూ బ్యాంకు లావాదేవీలు, బీమా పథకాల గురించి వివరించారు. బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బ్యాంకు రుణాలు చెల్లించిన వారికి కొత్త రుణాలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఫీల్డ్ అధికారి ప్రవీణ్‌రెడ్డి, ఐకేపీ సీసీ తుకారాం, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

నేడు బౌద్ధ ఆచార్య సమాప్తి

ఆదిలాబాద్ రూరల్, అక్టోబర్ 18 : భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న శ్రామినేర్ బౌద్ధ ఆచార్య సమాప్తి కార్యక్రమం గురువారం ఉంటుందని భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దయానంద్ కాంబ్లే, దయానంద్ పోట్పోడే తెలిపారు. బుధవారం కైలాస్‌నగర్‌లోని అశోక బుద్ధ విహార్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. బౌద్ధ ఉపాసక, ఉపాసికులు పెద్ద సంఖ్యలో తెల్లని వస్త్రాలు ధరించి జిల్లా కేంద్రంలోని కైలాస్‌నగర్‌లోని అశోక బుద్ధ విహార్‌కు తరలిరావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఉత్తర తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు ప్రభాకర్ గడపాలే, రత్నజాడే ప్రజ్ఞా కుమార్ హాజరువుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో భారతీయ బౌద్ధ మహాసభ సభ్యులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

జైనథ్, అక్టోబర్ 18: మహిళ సంఘాల సభ్యులు బ్యాంకు సేవలను వినియోగించుకొని ఆర్థికంగా ఎదగాలని తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఇన్‌చార్జి మేనేజర్ సుమన్ రెడ్డి సూచించారు. బుధవారం కరంజీలో పీఎంఎఫ్ఎంఈ పథకం ద్వారా మంజూరైన ఆయిల్ మిల్లును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళ సంఘాల సభ్యులు గ్రామాల్లో చిన్నచిన్న వ్యాపారాలు చేసుకుంటే బ్యాంకు ఆర్థిక సహాయాన్ని అందిస్తుందన్నారు. ఆయిల్ మిల్లుకు రూ.2 లక్షల 50 వేలు మంజూరు కాగా పది శాతం కంట్రిబ్యూషన్ పోను 30 శాతం సబ్సిడీ ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఏపీఎం భగవాండ్లు, సీసీలు టీ వెంకట్ రెడ్డి, జీ శ్రీనివాస్ రెడ్డి, లబ్ధిదారులు సోమ సురేఖ, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

కరంజీలో ఆయిల్ మిల్లును ప్రారంభిస్తున్న ఇన్‌చార్జి మేనేజర్ సుమన్ రెడ్డి